క్లుప్తంగా

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి

అల్లాదుర్గం(మెదక్): ఐకేపీలో ఎన్నో ఏళ్లుగా మండల సమైఖ్యలో విధులు నిర్వర్తిస్తున్న వీఓఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అల్లాదుర్గం మండల వీఓఏల సంఘం సభ్యులు అన్నారు. మంగళవారం సమస్యలు పరిష్కరించకుంటే ఏప్రిల్ 1 నుంచి సమ్మె చేస్తామని ఏపీఎంకు నోటీసులు ఇచ్చారు. సంఘం సభ్యులు పవిత్ర, కవిత, ఉమా, శివకుమార్, అలీహూసెన్, గోపాల్‌రెడ్డి, రాజమల్లు, శాంతమ్మ, కిష్టయ్య పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు ప్రొసీడింగ్ అందజేత

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో గౌడ సంఘానికి, మండలంలోని చల్మెడ గ్రామంలో ముదిరాజ్ సంఘానికి మంగళవారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవడానికి మండల బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కుల సంఘాలకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. చల్మెడ ఎంపీటీసీ బాల్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మహేశ్, నిజాంపేట గౌడ కులస్తులు బజారు స్వామి గౌడ్, సిద్ధగౌడ్, చిన్న అంజాగౌడ్, చిరంజీవిగౌడ్, రంజిత్‌గౌడ్, రామాగౌడ్, చల్మెడ ముదిరాజ్ సంఘ కులస్తులు రమేశ్, బొమ్మెన మల్లేశం, సురేష్, స్వామి పాల్గొన్నారు.

చిన్నఘనపూర్ సీఈఓను విధుల్లోకి తీసుకోవాలి

మెదక్ కలెక్టరేట్: మండలంలోని చిన్నఘనపూర్ సీఈఓగా సత్యనారాయణరెడ్డిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ చిన్నఘనపూర్ సహకార సంఘం రైతులు మంగళవారం మెదక్ జిల్లా కలెక్టరేట్‌లో డీసీఓ కరుణను కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన డీసీఓ కరుణ సంఘాన్ని సందర్శించి, సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

కొనసాగుతున్న దీక్ష



దీక్షలో అఖిలపక్షం ప్రతినిధులు

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ సాధన కోసం పట్టణంలో దీక్ష కొనసాగుతున్నాయి. మంగళవారం రెండో రోజుకు చేరుకోగా, దీక్షకు కుల సంఘాలు, పలు పార్టీల ప్రతినిధులు సంఘీభావం ప్రకటించారు. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అఖిలపక్షం నేతలు విజ్ఞప్తిచేశారు.

మట్టి అక్రమ రవాణా అడ్డగింత

మెదక్ మున్సిపాలిటీ: మెదక్ శివారులోని దళితుల భూమిలో నుంచి అక్రమంగా మట్టిని దొంగలిస్తున్న వారిని అడ్డుకున్నట్లు వైఎస్సార్ సీపీ నాయకులు వనపర్తి రోహిత్, ఎమ్మార్పీఎస్ నాయకులు బాల్‌రాజ్ తెలిపారు. మంగళవారం అక్రమంగా మట్టి తరలిస్తున్న ప్రాంతంలోకి వెళ్లి అక్కడ ఉన్న టిప్పర్లను మట్టి రవాణా చేయకుండా అడ్డుకున్నట్లు తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకులు బాలరాజ్, కృష్ణ, సుధాకర్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలింపు

పాపన్నపేట(మెదక్): మండలంలోని లక్ష్మీనగర్ శివారులో అక్రమంగా మట్టి తరలిస్తున్న సంఘటన మంగళవారం వెలుగు చూసింది. అనుమతి లేకుండా మట్టి తరలిస్తున్న 5 ట్రాక్టర్లను పాపన్నపేట పోలీసులు అడ్డుకున్నట్లు సమాచారం.

కలప అక్రమ రవాణా వాహనం పట్టివేత

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కలప తరలిస్తున్న బోలెరో వాహనాన్ని రెవెన్యూ, అటవీశాఖ అధికారులు సంయుక్తంగా పట్టుకున్న సంఘటన మండలంలోని శీలాంపల్లి శివారులో మంగళవారం చోటు చేసుకుంది. అటవీశాఖ అధికారి రిజ్వానా మాట్లాడుతూ.. విశ్వసనీయ సమాచారంతో రెవెన్యూ, అధికారులతో సంయుక్తంగా పట్టుకొని, కలప వాహనాన్ని కొడిపల్లి అటవీశాఖ కార్యాలయాన్ని తరలించి, కేసు నమోదు చేశామన్నారు.

స్వయం ఉపాధి శిక్షణ తరగతులు

మెదక్‌జోన్: మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ఫెడరేషన్ చాంబర్స్ అండ్ కామర్స్ ఇండస్ట్రీస్, వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీస్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల ఎంటర్ ప్రెన్యూర్ మెంటర్ షిప్ ప్రోగ్రాం శిక్షణా తరగతులను తెలంగాణ చాంబర్స్ ఉమెన్ వింగ్ చైర్ పర్సన్ భగవతి దేవి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా చిన్న చిన్న నైపుణ్యాలతో స్వయం ఉపాధి పొందుతూ పదిమందికి ఉపాధి కల్పించవచ్చన్నారు. వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ జనరల్ మేనేజర్ బిజు జోసెఫ్ మాట్లాడుతూ స్వయం శక్తితో విద్యార్థులు వ్యాపారాన్ని ప్రారంభిస్తే అన్ని విధాలా సహకరిస్తామన్నారు. ప్రముఖ ఆర్థికవేత్త పల్లం రాజు, వ్యాపార వక్త మల్లికార్జున్ గుప్తా స్వయం ఉపాధి సాధనా మార్గాలను రెండు సెషన్లలో వివరించారు. శిక్షణ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ గణపతి అధ్యక్షత వహించారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

కొడిపల్లి(నర్సాపూర్): చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ శశికళ అన్నారు. మంగళవారం మండలంలోని మహ్మద్‌నగర్‌లో అంగన్‌వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించి, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గర్భిణులు, బాలింతలు చిరుధాన్యాలతో కూడిన పోషకాహారం తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ఇచ్చే ఆరోగ్యలక్ష్మి ఒక్కపూట భోజనం, పాలు, కోడిగుడ్లు పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రక్తహీనతను నివారించేందుకు ఆకుకూరలు అధికంగా తీసుకోవాలని వివరించారు. అనంతరం పోషకాహారం తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నిర్మల, ఏసుమణి తదితరులు పాల్గొన్నారు.



కొడిపల్లి(నర్సాపూర్): ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

వెల్దుర్తి(తూప్రాన్): పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా వెల్దుర్తి ప్రభుత్వ ఆస్పత్రిలో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాల వాడకం, వాటి ప్రయోజనాల గురించి వివరిస్తూ చిరుధాన్యాలు ప్రదర్శించారు. పోషణ విలువలు కలిగిన రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు, సామెలు వంటి వాటిని సమపాలల్లో తీసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి, వైద్యాధికారి డా. శిరీష, సర్పంచ్ భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మహిళలు తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సర్పంచ్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి మహిళలకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారంపై మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వాటి గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సైపర్ వైజర్ మెహతాబేగం, పీఏసీఎస్ డైరక్టర్ జావీద్‌పాషా, ఏపీఎం పెంటాగౌడ్, సీసీ కృష్ణవేణి పాల్గొన్నారు.



మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రంలో ..



వెల్దుర్తి(తూప్రాన్): మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి

తూప్రాన్: చిరుధాన్యాల్లోనే పోషకాలు పుష్కలంగా ఉంటాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వరూప అన్నారు. మంగళవారం పట్టణంలో 7వ అంగన్‌వాడీ కేంద్రంలో చిరుధాన్యాలపై చైతన్య డీగ్రి కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా సుదర్శన నరసింహ యాగం



యాగం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి

మెదక్ రూరల్: హవేలీఘనపూర్ మండలంలోని కూచన్‌పల్లి గ్రామంలోని తన వ్యవసాయ క్షేత్రంలో సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి సుదర్శన నరసింహ యాగాన్ని వేద పండితులతో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రిత్వికులు విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనం నిర్వహించి అగ్ని ప్రతిష్ఠ గావించారు. అనంతరం సుదర్శన నారసింహుడిని కొలుస్తూ హవనం చేశారు. 100 సుదర్శన శతకాలను పఠిస్తూ ఆహుతులు జరిపారు. అనంతరం పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. స్వామివారికి తులసీ నామార్చన, అమ్మవారికి కుంకుమార్చన శాస్త్రోక్తంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, పాపన్నపేట టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రశాంత్‌రెడ్డి, రామాయంపేట మాజీ ఏఎంసీ చైర్మన్ గంగా నరేందర్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమంత్‌రెడ్డి, హవేలిఘనపూర్ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు దేవగౌడ్, నోముల శ్రీకాంత్, యామిరెడ్డి, శీను నాయక్, మన్నె లక్ష్మీ నారాయణ, శ్రీహరి, వినోద్, సాయగౌడ్, సాయిలు, రాజు నాయక్, సుభాష్, సిద్ధగౌడ్, రాజిరెడ్డి, శివప్రసాద్‌రావు, రవి, నరసింహరెడ్డి, నాగరాజు, జానకి రామ్‌రెడ్డి, సంగయ్య, రాజాసింగ్, ఎంపీటీసీలు చిట్యాల శ్రీనివాస్, రాజారెడ్డి, సిద్దిరెడ్డి, దుర్గారావు, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ సురేందర్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్, మెదక్ పట్టణ టీఆర్ఎస్ నాయకులు, ఉపసర్పంచ్ అజయ్‌గౌడ్, పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్‌కృష్ణ, రాష్ట్ర నాయకుడు మల్లారెడ్డి, విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ జానకి రామ్, డీఈ శ్రీనివాసరావు పలువురు జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్యకేంద్రం పరిశీలన



వివరాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా వైద్యాధికారి

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి చందూనాయక్ మంగళవారం సందర్శిచారు. ఈ సందర్భంగా ఆస్పత్రికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఎన్‌సీడీ కార్యక్రమంతో పాటు ఆయుష్మాన్ భారత్ వెల్‌నెస్ సెంటర్ల బ్రాండింగ్ చేసిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ అనీల్‌కుమార్, పగడయ్య, పావని, అనిత, సిబ్బంది ఉన్నారు.

'ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణం త్వరలో పూర్తిచేస్తాం'



ఎమ్మెల్యే, కలెక్టర్‌తో ప్రెస్‌క్లబ్ సభ్యులు

మెదక్ కలెక్టరేట్: మెదక్ ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణం త్వరలో పూర్తి చేయిస్తామని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షుడు దొంతి నరేశ్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నేతృత్వంలో జర్నలిస్టులు మంగళవారం మెదక్ కలెక్టరేట్‌లో ఎమ్మెల్యే, కలెక్టర్ రాజర్షిషాను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఎమ్మెల్యే, కలెక్టర్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి అభినందించారు.

సీతారాముల పల్లకి సేవ

పెద్ద శంకరంపేట(మెదక్): శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా పెద్ద శంకరంపేటలో సీతారాముల పల్లకి సేవను నిర్వహించారు. ఎంపీపీ శ్రీనివాస్ సర్పంచ్ సత్యనారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షుడు కనక రాజు, సభ్యులు రవీందర్, గంగాధర్, సర్వేశ్వర్, భక్తులు పాల్గొన్నారు.

టేబుల్ క్లాత్‌గా బతుకమ్మ చీరలు

శివ్వంపేట(నర్సాపూర్): కంటి వెలుగు శిబిరం టేబుల్స్ క్లాత్‌గా నిర్వాహకులు బతుకమ్మ చీరలను వాడారు. మండలంలోని చండి గ్రామంలో మంగళవారం కంటి వెలుగు శిబిరం ప్రారంభించారు. శిబిరంలో వివిధ పరీక్షల కోసం ఏర్పాటు చేసిన టేబుల్స్‌పై బతుకమ్మ చీరలను కత్తిరించి టేబుల్ క్లత్‌గా వేశారు.



టేబుల్ క్లాత్‌గా బతుకమ్మ చీర

పరామర్శ

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలోని శేరిపల్లి గ్రామంలో ఆత్మహత్యకు పాల్పడ్డ బాబు కుటుంబ సభ్యులను మంగళవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. పీసీసీ సభ్యులు సుప్రభాతరావు, మ్యాడం బాలకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యుల వివరాలు సేకరించారు. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని వారు విజ్ఞప్తిచేశారు. బాధిత కుటుంబానికి రెండు పడకల ఇళ్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. వారివెంట పార్టీ నార్సింగి మండల అధ్యక్షుడు గోవర్ధన్, చిన్నశంకరంపేట వైస్ ఎంపీపీ సత్యాగౌడ్, టీ.మాందాపూర్ ఎంపీటీసీ ప్రసాద్‌గౌడ్, పార్టీ జిల్లా నాయకులు గొండస్వామి, పార్టీ రామాయంపేట పట్టణ కార్యదర్శి అల్లాడి వెంకటేశ్, మాజీ అధ్యక్షుడు ధాకిస్వామి, రామాయంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు బొట్ల బాబు, నవీన్, రమేశ్, నర్సింలు, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సంక్షిప్త వార్తలు

◆ **గ్రామ శాఖ అధ్యక్షుడు తొలగింపు**

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని పిల్లుట్ల బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్‌ని పార్టీ నుంచి సస్పెండ్ (తొలగింపు) చేసినట్లు బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ మంగళవారం తెలిపారు. ఆంజనేయులుగౌడ్ పార్టీ నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తుండడంతో పాటు సొంత పార్టీకి చెందిన పెద్దలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తుండడంపై పార్టీ అధిష్టానం ఆదేశాల ప్రకారం తొలగిస్తున్నట్లు చెప్పారు. ఆంజనేయులుగౌడ్‌తో బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని చెప్పారు.

◆ **ఆర్థికసాయం**

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలోని శేరిపల్లి గ్రామంలో ఆత్మహత్యకు పాల్పడ్డ బాబు కుటుంబ సభ్యులను మంగళవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. పీసీసీ సభ్యులు సుప్రభాతరావు, మ్యాడం బాలకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి మృతుని కుటుంబ సభ్యుల వివరాలు సేకరించారు. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. వారి వెంట పార్టీ నార్సింగి మండలాధ్యక్షుడు గోవర్ధన్, చిన్నశంకరంపేట వైస్ ఎంపీపీ సత్యాగౌడ్, టీ.మాందాపూర్ ఎంపీటీసీ ప్రసాద్‌గౌడ్, పార్టీ జిల్లా నాయకులు గొండస్వామి, పార్టీ రామాయంపేట పట్టణ కార్యదర్శి అల్లాడి వెంకటేశ్, మాజీ అధ్యక్షుడు ధాకిస్వామి, రామాయంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు బాబు, నవీన్, రమేశ్, నర్సింలు, మణికంఠ, పాల్గొన్నారు.

◆ **విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ**

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని ఆయా పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు విగ్రాం రామాగౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ ఆదేశానుసారం మంగళవారం విద్యార్థులకు పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. పేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మహంకాళి, సిద్ధూ, మణికంఠ, లోకేష్, సుదీర్, పవన్, వెంకట్ కృష్ణ గౌడ్, మహేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

◆ **బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలి**

మనోహరాబాద్(తూప్రాన్): మండల స్థాయి బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మహేశ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శుభం గార్డెన్‌లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ఏప్రిల్ 1న నిర్వహించే మండల స్థాయి ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

◆ **సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం**

రేగోడ్(మెదక్): పోచారం గ్రామంలోని పోలీస్ రాములు కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం పనులను సర్పంచ్ సునీల్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బుచ్చయ్య మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాలయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ **విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్**

టేక్మాల్(మెదక్): విద్యార్థుల చేతుల్లోనే దేశభవిష్యత్ ఉంటుందని ఎంఈఓ నీలకంఠం అన్నారు. మంగళవారం మండలంలోని దనూర ఉన్నత పాఠశాలలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. సర్పంచ్ గౌతమ్‌రాజు, హెచ్ఎం సంజీవయ్య, మండల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రసాద్, రవీందర్ రెడ్డి, ప్రవీణ్, నర్సింలు, శ్రీశైలం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ **కాంగ్రెస్ ఆత్మగౌరవ యాత్ర**

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలోని వల్లభాపూర్, వడ్డెర కాలనీ, గిరిజన తండాలో మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తలు ఆత్మగౌరవ యాత్ర నిర్వహించారు. దుబ్బాక నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజావ్యతిరేక కార్యకలాపాలను వివరించారు. ఆయనవెంట పార్టీ మండలాధ్యక్షుడు గోవర్ధన్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు స్వామి, జిల్లా నాయకుడు గొండస్వామి, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, యాదగిరి, సుధాకర్, శంకర్‌నాయక్, రఫీక్, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

◆ **సరస్వతీ విగ్రహ ప్రతిష్ఠ**

పాపన్నపేట(మెదక్): మండలంలోని కొడుపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం జ్ఞాన సరస్వతీ ఫౌండేషన్ ట్రస్ట్ అందించిన సరస్వతీ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. సర్పంచ్ సంగప్ప, ఉపసర్పంచ్ దుర్గయ్య, కాశీనాథ్‌రావు, భీమప్ప, శంకర్, అశోక్, భూమయ్య, హెచ్ఎం నవీన్, ఎస్ఎంసీ చైర్మన్ సిద్ధిరాములు, ఉపాధ్యాయులున్నారు.

◆ **నీటి సమస్య తలెత్తకుండా చర్యలు**

నర్సాపూర్: మున్సిపాలిటీ పరిధిలో కరెంట్ బోర్ల మరమ్మతు పనులు చేపడుతున్నామని మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ అన్నారు. మిషన్ భగీరథ పథకం నల్లాల నుంచి తగినంత నీరు రాకపోయినా నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

◆ **ఘనంగా శివాలయ వార్షికోత్సవాలు**

చేగుంట(తూప్రాన్): మండలంలోని చిన్నశివునూర్ శివాలయ 58వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయంలో అభిషేకం నవగ్రహ హోమం, శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. ఆలయ అర్చకుడు సంఘమేశ్వర పంతులు , సర్పంచ్ అశోక్, ఉపసర్పంచ్ స్వామి, గోలి రాములు, రమేశ్, నాగులు, వెంకటేశంతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

జిల్లా విద్యాధికారి రాధా కిషన్

పెద్దశంకరంపేట(మెదక్): త్వరలో జరగబోయే పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు. మంగళవారం పెద్దశంకరంపేటలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో మొత్తం 69 సెంటర్లలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఆయన వెంట మండల విద్యాధికారి బుచ్చా నాయక్, పీజీ హెచ్ఎంలు సుజాత, విఠల్, రాజేశ్వరరావు, విజయ్ కుమార్, రామచంద్రచారి, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేగోడ్(మెదక్): పదోతరగతి పరీక్షల్లో పదికి పది శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని డీఈఓ రాధకిషన్ అన్నారు. మండల కేంద్రం రేగోడ్‌లోని పదో తరగతి పరీక్షా కేంద్రం మోడల్ స్కూల్‌ను మంగళవారం ఆయన సందర్శించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బుచ్చా నాయక్, ఏసిఈలు సుదర్శన్ మూర్తి, రామేశ్వర్ ప్రసాద్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జయప్రకాశ్, సీఆర్‌పీలు రవి, సంతోష్ పాల్గొన్నారు.



రేగోడ్(మెదక్): పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఈఓ రాధకిషన్

కొల్చారం(నర్సాపూర్): పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా విద్యాధికారి రాధా కిషన్ తెలిపారు. మంగళవారం మండలంలోని రంగంపేట ఉన్నత పాఠశాలను విద్యాధికారి తనిఖీ చేశారు. అనంతరం ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పట్టీలను, రికార్డులను పరిశీలించారు. విద్యాధికారి వెంట పాఠశాల హెచ్ఎం ఖాజా అలీ, ఉపాధ్యాయులు ఉన్నారు.

వరిలో అగ్గితెగులు నివారించుకోవాలి

కౌడిపల్లి(నర్సాపూర్): వరి పంటలో అగ్గితెగులు నివారించుకోవాలని ఏఓ స్వప్న తెలిపారు. మంగళవారం మండల కేంద్రం కౌడిపల్లిలో పలువురు రైతుల వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వరి పంటలో అగ్గితెగులు ఆశిస్తుందన్నారు. నివారణ కోసం ట్రైసైక్లోజోల్ 6 గ్రాములు ఎకరాకు, లేదా పెకాక్సిస్ట్రోబిన్, టెబుకోనజోల్ 250 మిల్లీ లీటర్లు 200 లీటర్ల నీటిని కలిపి స్ప్రే చేయాలని తెలిపారు. స్ప్రే చేయాలన్నారు. ఏఈఓలు సృజన, దివ్యశ్రీ, రైతు ధాక్యనాయక్ పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటుతో లాభాలు

చిన్నశంకరంపేట(మెదక్): రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటుతో రైతులకు పలు ప్రయోజనాలు అందనున్నాయని ఫార్మర్ ఫౌండేషన్ ఆర్గనైజేషన్ రిజియన్ కో ఆర్డినేటర్ గంగాధర్ అన్నారు. మంగళవారం చిన్నశంకరంపేట మండల పరిషత్ సమావేశ మందిరంలో రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటుతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘంగా ఏర్పాటుకు కనీసం 300 మంది సభ్యులు, పది మంది డైరెక్టర్లతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. సభ్యులు జమ చేసిన మొత్తానికి సమానంగా నాబార్డు నిధులు అందించనున్నట్లు తెలిపారు.

ఇద్దరు యువకుల మృతి

చేగుంట(తూప్రాన్): బావిలో మోటారు దించడానికి వెళ్లిన ఇద్దరు యువకులు మృతి చెందారు. ఈ సంఘటన మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన మైసమ్మగారి స్వామి(25)బాయికాడి ప్రవీణ్(20) మరో ఇద్దరితో కలిసి ప్రవీణ్‌కు చెందిన వ్యవసాయ బావిలో మోటారు దించడానికి వెళ్లారు. ఈ క్రమంలో మోటారు దించే క్రమంలో పట్టుతప్పి ప్రమాదవశాత్తు బావిలోపడి మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు బావి వద్దకు చేరుకొని మృతదేహాలను బయటకు తీసేందుకు నీటిని తోడుతున్నారు. ప్రమాద విషయం స్థానికులు పోలీసులకు తెలపగా సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ ప్రారంభించారు. మృతుడు స్వామికి ఇటీవల నిశ్చితార్థ మైంది. మేలో వివాహం జరగాల్సి ఉందని స్థానికులు తెలిపారు.



స్వామి (ఫైల్)



ప్రవీణ్(ఫైల్)

వైభవంగా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం



అమ్మవారికి పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, నాయకులు

నర్సాపూర్: పట్టణంలోని వైభవంగా రేణుకాఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు లతరమేశ్, లక్ష్మీనగేష్, రాజేందర్, బుచ్చేష్‌యాదవ్, యాదగిరి, ఆయా పార్టీల నాయకులు, కాలనీవాసులు మొక్కులు తీర్చుకున్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లి రేణుకా ఎల్లమ్మదేవి ఆలయంలో మంగళవారం గౌడసంఘం ఆధ్వర్యంలో మహ్మద్‌నగర్ సొసైటీ సీఈఓ దుర్గాగౌడ్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ పురోహితులు రాజేశ్వరశర్మ అమ్మవారికి పూజలు చేశారు. జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీధర్‌గుప్తా, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు చంద్రం కృష్ణగౌడ్, ఎస్ఎంసీ చైర్మన్ జగన్, శ్యాంసుందర్‌రావు, బాలగౌడ్, శ్రవణ్, మోతిలాల్‌గౌడ్, దర్జి చంద్రం, రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్

శివ్వంపేట(నర్సాపూర్): ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా అన్నారు. మండలంలోని 10 ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 508 మంది విద్యార్థులకు పరీక్ష సామగ్రి మంగళవారం అందజేశారు. ఆయా పాఠశాలల హెచ్ఎంలు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లావణ్య, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ నర్సింహరెడ్డి, ఉప సర్పంచ్‌లు పద్మ, కామిని శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మండల కేంద్రమైన శివ్వంపేటలో బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు జెడ్పీటీసీ రూ.50 వేల విరాళం మంగళవారం దళిత నాయకులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోచగౌడ్, గౌరీశంకర్, కొండల్, షేక్‌అలీ తదితరులు ఉన్నారు.



పరీక్ష ప్యాడ్లు అందిస్తున్న జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా

పోచమ్మకు ఎమ్మెల్యే పూజలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలోని పోచమ్మదేవి, రేణుకాఎల్లమ్మ, ఆంజనేయ స్వామి ఆలయాల్లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌గుప్తా, సొసైటీ వైస్‌చైర్మన్ చిన్నంరెడ్డి, రాజిరెడ్డి, మోతిలాల్‌గౌడ్, సత్యనారాయణ పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నీటి సమస్య తీరేదెన్నడు ?

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని హరిచంద్ తండాలో గత పక్షం రోజులుగా నీటి సమస్య నెలకొందని మంగళవారం తండావాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తండాల్లో ఉన్న సింగిల్‌ఫేజ్ బోర్‌లో నీళ్లు తగ్గడం, మిషన్ భగీరథ నల్లా నీళ్లు రాకపోవడంతో నీటి సమస్య తలెత్తిందన్నారు. పక్కన ఉన్న రైతుల పంట పొలాల నుంచి నీటిని తెచ్చుకునేందుకు వెలితే రైతులు రానివ్వడంలేదని చెప్పారు. వ్యవసాయ బోరుబావుల్లో సైతం నీళ్లు తగ్గగా ప్రస్తుతం వరి పంట పాలు తాగేదశలో ఉండటంతో పంటకు నీళ్లు సరిపోవడంలేదని రైతులు నీళ్లకు రానివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడం, సింగిల్‌ఫేజ్ బోరు సరిగా నీళ్లు పోయకపోవడంతో సమస్య తీవ్రంగా ఉందన్నారు. అధికారులు స్పందించి, సమస్య తీర్చాలని తండావాసులు కోరారు. ఈ విషయమైన సర్పంచ్ లక్యానాయక్ మాట్లాడుతూ.. భగీరథ మంచినీళ్లు రాకపోవడంతో సమస్య ఉందని, నీటి సమస్య తీరుస్తామని తెలిపారు.



హరిచంద్‌తండాలో నీటి సమస్యను వివరిస్తున్న తండావాసులు